

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 310 | పేజీలు - 08 | వెల - 05/- | శుక్రవారం 06-11-2026



రాష్ట్రవ్యాప్తంగా ముగిసిన

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్

ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు

చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ

- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు



ఓటు వేసే అవకాశం కల్పించారు.

మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని

మిగతా 2లో

రాహుల్ ర్యాలీకి గైర్హాజరు

: మేనమామ పెద్దకర్మకు వెళ్లినా యూత్ కాంగ్రెస్ నేతపై వేటు!

- రాహుల్ గాంధీ ర్యాలీకి హాజరుకాని 200 మంది యూత్ కాంగ్రెస్ నేతలపై వేటు
- మేనమామ పెద్దకర్మకు వెళ్లినందుకు నేత రోహిత్ రజోరియా సస్పెన్షన్
- తెలంగాణలో 14 మంది సహా ఏడు రాష్ట్రాల్లో కార్యకర్తలపై చర్యలు
- బార్‌కోడ్, యాప్‌తో హాజరును ట్రాక్ చేసిన యూత్ కాంగ్రెస్
- క్రమశిక్షణ కోసమే ఈ చర్యలని సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్ నాయకత్వం



కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ చర్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న రాహుల్ గాంధీ పాల్గొన్న ఇండియా కూటమి ర్యాలీకి హాజరుకాని వారిపై యూత్ కాంగ్రెస్ నాయకత్వం కఠినంగా వ్యవహరించింది. దేశవ్యాప్తంగా సుమారు 200 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే, మేనమామ పెద్దకర్మకు హాజరైనందుకు తనను సస్పెండ్ చేయడంపై ఓ యువజన నాయకుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం ఈ వ్యవహారానికి కేంద్ర బిందువుగా మారింది.

వివరాల్లోకి వెళితే.. యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న రోహిత్ రజోరియా, తన మేనమామ మరణానంతర కర్మకాండల (తెర్వి) కారణంగా

మిగతాది 2లో

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ



2లో

ట్రంప్‌కు మధ్యంతర షాక్..

- మధ్యంతర ఎన్నికల ఓటమిపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ విశ్లేషణ
- ఇరాన్ యుద్ధమే రిపబ్లికన్ల ఓటమికి ప్రధాన కారణమన్న వాన్స్
- వాన్స్ వ్యాఖ్యలను సమర్థించినా.. 2028 రేసుపై స్పందించని ట్రంప్
- రిపబ్లికన్ పార్టీ భవిష్యత్ నాయకత్వంపై మొదలైన ఊహాగానాలు

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్‌ను ఇరకాటంలో పడేయడంతో ఎదురైన పరాభవం అధ్యక్షుడు ఇదే అదునుగా ఉపాధ్యక్షుడు



2లో

ఉద్యోగులకు స్వచ్ఛంద

నిష్క్రమణ ఆఫర్.. మైక్రోసాఫ్ట్, గూగుల్ బాటలో మెటా!

- ఫ్రాన్స్‌లో ఉద్యోగులకు మెటా స్వచ్ఛంద నిష్క్రమణ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం
- సుమారు 100 మంది ఉద్యోగులపై ప్రభావం ఉండే అవకాశం
- ఒక్కో ఏడాది సర్వీసుకు 2.15 నెలల జీతం ఆఫర్ చేసినట్లు కథనాలు
- పది నెలల పాటు 80 శాతం వేతనంతో సెలవు అని సమాచారం
- నైపుణ్య శిక్షణ, వ్యాపార ప్రారంభానికి సహకారం అందచే యోచనలో మెటా

ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతున్న వేళ.. మరో కొత్త పరిణామం చోటుచేసుకుంటోంది. ఉద్యోగులను నేరుగా తొలగించకుండా స్వచ్ఛందంగా సంస్థ నుంచి వైదొలిగే అవకాశాన్ని కల్పిస్తున్నాయి దిగ్గజ కంపెనీలు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్ ఈ విధానాన్ని అనుసరిస్తుండగా.. తాజాగా ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కూడా ఆ జాబితాలో చేరినట్లు సమాచారం.ఫ్రాన్స్‌లోని తమ ఉద్యోగులకు స్వచ్ఛంద నిష్క్రమణ పథకాన్ని మెటా ప్రతిపాదించినట్లు ఫ్రెంచ్ మీడియా సంస్థ




'లా లెటర్' వెల్లడించింది.

మిగతాది 2లో

యూపీఎస్సీ సివిల్స్

మెయిన్స్ 2026.. ఫలితాలు వచ్చేశాయి!

- ఇంటర్వ్యూలకు 2,526 మంది అర్హత
- అర్హత సాధించిన వారు నవంబర్ 25 లోపు ఆన్‌లైన్ దరఖాస్తులు పూర్తిచేయాలి
- సుమారు 1,016 పోస్టుల భర్తీకి కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ
- త్వరలోనే ఇంటర్వ్యూ తేదీలను ప్రకటించనున్న యూపీఎస్సీ



2


ఒకే వేదికపై జగన్,

తమిళనాడు సీఎం విజయ్, కేటీఆర్

నూతన వధూవరులు శ్రేయ-ఉజ్వల్‌ను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు

- చెన్నైలో వైఎస్ కుటుంబ వివాహ వేడుకకు హాజరైన జగన్ దంపతులు
- వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం విజయ్, నటి త్రిష
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పెళ్లి వేడుక ఫొటోలు

వైసీపీ అధ్యక్షుడు జగన్, ఆయన అర్ధాంగి వైఎస్ భారతి చెన్నైలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుక పలువురు రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖుల కలయికతో ఓ అరుదైన ఘట్టానికి వేదికైంది.వివరాల్లోకి వెళితే, జగన్ బంధువు వైఎస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్‌తో చెన్నైలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో గురువారం అత్యంత వైభవంగా జరిగింది.



మిగతాది 2లో

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరిక

- హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- భూములు వెనక్కి తీసుకుంటారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ

వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల

మిగతాది 2లో



అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

- అయ్యప్ప సొసైటీ అక్రమ కట్టడాలపై సర్వేకు కవిత డిమాండ్
- కాంగ్రెస్ వచ్చాక 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపణ
- సీఎం సోదరులే డబ్బులు దండుకుంటున్నారని వ్యాఖ్య

హైదరాబాద్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.



2

రాహుల్ ర్యాలీకి గైర్హాజరు

తన మేనమామ మరణానంతర కర్మకాండల (తెర్వి) కారణంగా రాహుల్ ర్యాలీకి హాజరుకాలేదు. ఈ విషయం గురించి తాను ముందుగానే పార్టీ నాయకత్వానికి సమాచారం ఇచ్చానని, అందుకు సంబంధించిన కార్డును కూడా చూపించానని ఆయన తెలిపారు. అయినప్పటికీ, కనీసం వివరణ కోరకుండా తనను ఏకపక్షంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. గత 15 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నానని, అనేకసార్లు పార్టీ నిరసనల్లో పాల్గొని కేసులు, జైలు జీవితం కూడా అనుభవించానని, అయినా తన సేవలను గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు.

యూత్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి సభ్యులందరూ ఈ ర్యాలీకి తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ ముందుగానే ఆదేశాలు జారీ చేసింది. హాజరును ట్రాక్ చేసేందుకు బార్‌కోడ్ స్కానర్లు, "విత్ ఐవైసీ" (ఔట్‌స్ట్ర ర్‌జ) అనే ప్రత్యేక యాప్‌ను ఉపయోగించారు. సుమారు 15,000 మంది కార్యకర్తలు వచ్చారని నాయకులు చెబుతున్నా, సాంకేతిక సమస్యలు, కనెక్టివిటీ లోపాల వల్ల కేవలం 2,831 మంది మాత్రమే డిజిటల్‌గా రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిసింది. చాలామంది ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ర్యాలీకి గైర్హాజరయ్యారు.

రాష్ట్రాల వారీగా సస్పెన్షన్లు..

ర్యాలీకి హాజరుకాని వారిపై చేపట్టిన చర్యల్లో భాగంగా మధ్యప్రదేశ్‌లో 60 మంది, గుజరాత్‌లో 49, పశ్చిమ బెంగాల్‌లో 26, తెలంగాణలో 14, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో చెరో 13, హర్యానాలో 10 మందిని సస్పెండ్ చేశారు. ఈ సంఖ్య 500 వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

ఈ సస్పెన్షన్లపై యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ స్పందించారు. పార్టీలో జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ చర్యలు తీసుకున్నామని సమర్థించుకున్నారు. చురుగ్గా పనిచేసే కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించేందుకు ఇది దోహదపడుతుందని, భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు హాజరు శాతం పెంచడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ర్యాలీకి హాజరైన వారి సంఖ్యపై బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. మైదానంలో చాలా ప్రదేశాలు ఖాళీగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఏదేమైనా, ఒకే ఒక్క కార్యక్రమానికి హాజరుకాలేదని ఏళ్ల తరబడి చేసిన సేవలను, త్యాగాలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని సస్పెన్షన్‌కు గురైన నేతలు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్

మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్প ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు.

పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్దిష్ట సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు. అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

ఉద్యోగులకు స్వచ్ఛంద నిష్క్రమణ ఆఫర్.. మైక్రోసాఫ్ట్, గూగుల్ బాటలో మెటా!

ఫ్రాన్స్‌లోని తమ ఉద్యోగులకు స్వచ్ఛంద నిష్క్రమణ పథకాన్ని మెటా ప్రతిపాదించినట్లు ఫ్రెంచ్ మీడియా సంస్థ 'లా లెటర్' వెల్లడించింది. ఫ్రాన్స్‌లో మెటాకు ప్రస్తుతం సుమారు 300 మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ పథకం అమలైతే దాదాపు 100 మంది వరకు సంస్థను వీడే అవకాశం ఉందని కథనం పేర్కొంది. అయితే ఏ విభాగాల్లోని ఉద్యోగులపై ప్రభావం పడుతుందన్నది ఇంకా స్పష్టత రాలేదు.

మైక్రోసాఫ్ట్, గూగుల్ పథకాలకు భిన్నంగా మెటా ప్రతిపాదన ఉందని సమాచారం. ఫ్రాన్స్‌లోని కార్మిక చట్టాల ప్రకారం 'కలెక్టివ్ కాంట్రాక్చువల్ టెర్మినేషన్' (ఆర్‌సీసీ) విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఇందులో భాగంగా కంపెనీ, కార్మిక సంఘాల మధ్య చర్చలు జరిపి పరస్పర అంగీకారంతో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటారు. ఈ పథకంలో చేరాలనుకునే ఉద్యోగులు నవంబర్ 5లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని నివేదిక తెలిపింది.

ఈ పథకం కింద ఉద్యోగులకు ఆకర్షణీయమైన పరిహారం అందించే ప్రతిపాదనను మెటా ముందుకు తెచ్చినట్లు సమాచారం. ఉద్యోగి సంస్థలో పనిచేసిన ప్రతి ఏడాదికి 2.15 నెలల వేతనానికి సమానమైన మొత్తాన్ని చెల్లించనుంది. దీంతోపాటు పది నెలల పాటు మొబిలిటీ లీవ్ కల్పించి.. ఆ సమయంలో స్థూల వేతనంలో 80 శాతం చెల్లించేలా ప్రతిపాదించినట్లు కథనం పేర్కొంది. ఉద్యోగులకు వృత్తిపరమైన నైపుణ్యాల శిక్షణ, సొంతంగా వ్యాపారం ప్రారంభించేందుకు కూడా సహకారం అందించే అంశాన్ని మెటా పరిశీలిస్తున్నట్లు తెలిపింది.

ఈ ప్రతిపాదనపై జులై నుంచి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఫ్రాన్స్‌లో మెటా గతంలోనూ ఇదే తరహా విధానాన్ని అనుసరించింది. 2023లో కుదిరిన ఒప్పందం ప్రకారం అప్పట్లో సుమారు 350 మంది ఉద్యోగులున్న సంస్థలో 88 మంది వైదొలిగే అవకాశం ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా మెటాలో సుమారు 66 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఫ్రాన్స్‌లో ప్రతిపాదించిన పథకాన్ని ఇతర దేశాల్లోనూ అమలు చేస్తుందా? అన్నది ఇంకా తెలియరాలేదు. మరోవైపు గూగుల్ ఐదు దేశాల్లో ఉద్యోగులకు స్వచ్ఛంద నిష్క్రమణ అవకాశాలు కల్పించగా.. మైక్రోసాఫ్ట్ అమెరికా, కెనడా, భారత్, బ్రిటన్‌లోని 60 వేల మంది అర్హులైన ఉద్యోగుల కోసం బైఅవుట్ పథకాన్ని ప్రకటించింది.మెటా కూడా ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రపంచవ్యాప్తంగా 8 వేల ఉద్యోగాలను తగ్గించే ప్రణాళికను ప్రకటించింది. ఇది అప్పటి మొత్తం ఉద్యోగుల్లో 10 శాతానికి సమానం. మే నెలలో మరో 7 వేల మంది ఉద్యోగులను ఏఐకి సంబంధించిన విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఏఐ సాయంతో గతంలో పెద్ద బృందాలు చేయాల్సిన పనులను ఇప్పుడు ఒక్క ఉద్యోగే పూర్తి చేయగలుగుతున్నారని సంస్థ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ గతంలో పేర్కొన్నారు. 2026లో డిజిటల్ మౌలిక సదుపాయాలు, డేటా కేంద్రాల కోసం మెటా 135 నుంచి 145 బిలియన్ డాలర్ల వరకు మూలధన వ్యయం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్న టెక్ దిగ్గజాలు.. అదే సమయంలో ఉద్యోగుల సంఖ్యను, పని విధానాలను పునర్వ్యవస్థీకరిస్తుండటం గమనార్హం.

రాహుల్‌కు అమిత్ షా సవాల్!



ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.

దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు.

వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.

ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ 2026.. ఫలితాలు వచ్చేశాయి!

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సివిల్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్ 2026 ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) గురువారం (నవంబర్ 5) ప్రకటించింది. ఈ ఫలితాల్లో మొత్తం 2,526 మంది అభ్యర్థులు తదుపరి దశ అయిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించినట్లు యూపీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది ఆగస్టు 21, 22, 23, 29, 30 తేదీల్లో యూపీఎస్సీ ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. అంతకుముందు జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించిన 13,343 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు హాజరయ్యారు. మొత్తం 1,016 సివిల్ సర్వీసెస్ పోస్టుల భర్తీ లక్ష్యంగా యూపీఎస్సీ ఈ భారీ ఎంపిక ప్రక్రియను చేపడుతోంది. అభ్యర్థులు తమ ఫలితాలను యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ బజూంఎ.స్ర్తశీజ.అఅ లో చూసుకోవచ్చు. వెబ్‌సైట్‌లోని 'ఔతీఱ్‌వఅ =వంబశ్రీం' సెక్షన్‌లో ఫలితాల పీడీఎఫ్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ రోల్ నంబర్ లేదా పేరు ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చు. **అర్హత సాధించిన వారికి కీలక సూచన** మెయిన్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు తమ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ (ణూఖీ)లో అవసరమైన సమాచారాన్ని తప్పనిసరిగా అప్‌డేట్ చేయాల్సి ఉంటుందని యూపీఎస్సీ స్పష్టం చేసింది. ఇందుకు నవంబర్ 11 నుంచి నవంబర్ 25 సాయంత్రం 6 గంటల వరకు గడువు విధించింది. ఈ ప్రక్రియ పూర్తి చేయని వారికి ఇంటర్వ్యూకు సంబంధించిన ఈ-సమన్ లెటర్ జారీలో సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరించింది. పర్సనాలిటీ టెస్ట్‌లను న్యూఢిల్లీలోని ధోల్పూర్ హౌస్‌లో ఉన్న యూపీఎస్సీ కార్యాలయంలో నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ తేదీలను త్వరలో ప్రకటించనున్నారు. అభ్యర్థులకు పోస్టు ద్వారా కాకుండా ఆన్‌లైన్‌లోనే ఈ-సమన్ లెటర్లను అందుబాటులో ఉంచుతారు. ఎంపిక ప్రక్రియ పూర్తయి, తుది ఫలితాలు ప్రకటించిన 15 రోజుల్లోగా అభ్యర్థులందరి మార్క్‌షీట్లను వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని యూపీఎస్సీ తెలిపింది.

ఒకే వేదికపై జగన్, తమిళనాడు సీఎం విజయ్, కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ దంపతులు, వేదికపైకి వెళ్లి నూతన జంట శ్రేయ-ఉజ్వల్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుక ఓ అరుదైన రాజకీయ కలయికకు కేంద్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా హాజరయ్యారు. ముగ్గురు కీలక నేతలు ఒకే వేదికపై కనిపించడం అక్కడున్న వారిని ఆకర్షించింది. జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాగా, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ప్రముఖ నటి త్రిషతో కలిసి ఈ వేడుకకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువురూ నూతన దంపతులను అభినందించారు. ఒకే వేదికపై రాజకీయ, వ్యాపార, సినీ రంగ ప్రముఖులు సందడి చేయడంతో ఈ వివాహ మహోత్సవానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి


(మొదటి పేజీ తరువాయి)

సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

ట్రంప్‌కు మధ్యంతర షాక్..

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఎదురైన పరాభవం అధ్యక్షుడు ట్రంప్‌ను ఇరకాటంలో పడేయడంతో ఇదే అదునుగా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 2028 అధ్యక్ష ఎన్నికల కోసం పావులు కదుపుతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్‌లోని ఉభయ సభల్లో డెమోక్రాట్లు ఆధిక్యం సాధించిన నేపథ్యంలో, పార్టీ ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తూ వాన్స్ చేసిన సుదీర్ఘ సోషల్ మీడియా పోస్ట్ ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది.



ఇరాన్ యుద్ధం, పెరిగిన జీవన వ్యయం, ద్రవ్యోల్బణం వంటి అంశాలే రిపబ్లికన్ల ఓటమికి ప్రధాన కారణాలని వాన్స్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. 2024లో ట్రంప్-వాన్స్ కూటమికి ఓటు వేసిన చాలామంది ఓటర్లు ఈసారి డెమోక్రాట్ల వైపు మొగ్గు చూపారని, పోల్స్‌ను ఉటంకిస్తూ ఆయన వివరించారు. "మన ఓటమికి ప్రధాన కారణం యుద్ధమే. ఈ విషయాన్ని స్వయంగా అధ్యక్షులే చెప్పారు" అని వాన్స్ రాశారు. యుద్ధాన్ని ముగించడం, ఆర్థిక అంశాలపై దృష్టి పెట్టడం, అమెరికా ఫస్ట్ విధానాన్ని అనుసరించడం, ఇజ్రాయెల్‌తో సంబంధాలను మార్చుకోవడం వంటి కారణాలతో ఓటర్లు పార్టీకి దూరమయ్యారని తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో అంతర్గత విమర్శలకు బదులు, ఓటమికి గల కారణాలపై నిజాయతీగా సమీక్షించుకోవాలని వాన్స్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇరాన్ వివాదానికి దౌత్యపరమైన పరిష్కారం కనుగొనాలని, వలస విధానంలో మార్పులు తీసుకురావాలని ఆయన సూచించారు. మరోవైపు, వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వాన్స్ ప్రకటన "మంచిదే" అని వ్యాఖ్యానించారు. అయితే, 2028లో వాన్స్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తారా? అనే ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. "ఏం జరుగుతుందో చూద్దాం. ఎవరు పోటీ చేస్తారో? ఇప్పుడే చెప్పలేం. బహుశా ఆయన పోటీ చేయకపోవచ్చు" అంటూ దాటవేశారు. ఇంధన ధరల పెరుగుదలకు, ఎన్నికల ఓటమికి యుద్ధం ఒక కారణమని ట్రంప్ అంగీకరించినప్పటికీ, తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్ కూడా ఈ చర్చలో గొంతు కలిపారు. కొన్ని ప్రాంతాల్లో పార్టీకి ఇది "వినాశకరమైన పరిణామం" లాంటిదని, తిరిగి మద్దతు కూడగట్టుకోవాలంటే మెరుగైన పాలన అందించాలని నొక్కిచెప్పారు. మాజీ గవర్నర్ నిక్కీ హేలీ సైతం, రిపబ్లికన్లు బాధ్యత వహించి ఓటర్ల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ ఫలితాల తర్వాత, 2028 ప్రెసిడెన్షియల్ నామినేషన్ కోసం జేడీ వాన్స్ అవకాశాలు తగ్గుముఖం పడుతున్నాయని, రాన్ డిశాంటిస్ వంటి నేతల గ్రాఫ్ పెరుగుతోందని పొలిటికల్ మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. ట్రంప్ పదవీకాలం ముగిసే వరకు కాంగ్రెస్‌పై డెమోక్రాట్ల నియంత్రణ ఉండనున్న నేపథ్యంలో, రిపబ్లికన్ పార్టీలో నాయకత్వం, భవిష్యత్ వ్యూహాలపై ఈ చర్చ మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది.

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీ లేని పోరాటం చేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్



బనగానపల్లె, నవంబర్ 5, పల్లెవెలుగు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. మద్దయ్య యాదవ్ ,బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిఠాయిలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు .జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుజి. నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. రామచంద్రా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.వీ. సుబ్రహ్మణ్యం, బనగానపల్లె మండల గౌరవ అధ్యక్షులు ఎం. రఘురామిరెడ్డి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, మండల కార్యదర్శి సూర్య రాజేష్ ,నాయకులు వెంకట రాముడు, ఆర్.టివి. ఓబులేసు, నగేష్ , ఈ. వెంకటరమణ గౌడ్, కుమారస్వామి, సీమ రత్నం బి .సాదక్ భాష, జనగలం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 5,పల్లెవెలుగు నంద్యాల జిల్లాలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

పరిషత్ ఎన్నికల పోలింగ్ సరళిపై

ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 5,పల్లెవెలుగు నంద్యాల, అన్నమయ్య జిల్లాల్లో జరుగుతున్న పరిషత్ ఎన్నికల పోలింగ్ సరళిపై రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో రెండు జిల్లాలకు చెందిన సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను, పోలింగ్ సరళిని, ప్రజల స్పందనను అడిగి తెలుసుకుంటున్నారు. పరిషత్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారనే ధీమాను మంత్రి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసం, అభివృద్ధి పట్ల ప్రజల్లో ఉన్న ఆకాంక్షలు ఎన్నికల్లో ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తావులేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఎన్నికల ప్రక్రియలో పార్టీ శ్రేణులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి సూచించారు.

వైస్సార్సీపీ నాయకుడు మృతి కి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె నవంబర్ 5,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల పట్టణం రంగరాజు పేట ఎత్తపు చంద్ర శేఖర్ రెడ్డి (వయసు 67 సంవత్సరాలు) అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, చిక్కెప్పలి ప్రసాద్ రెడ్డి,అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

- కొత్తచెరువు, బుక్కపట్నం, ఓడీసీ మండలాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కమ్మరి పార్వతమ్మ
- ఓటు హక్కు వినియోగించుకోవడానికి భారీగా తరలివచ్చిన ఓటర్లు
- దాదాపు అన్ని కేంద్రాల్లో 80 శాతం పోలింగ్ నమోదు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు, బుక్కపట్నం, ఓబుళదేవరచెరువు (ఓడీసీ) మండలాల్లో గురువారం నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిశాయి. ఎన్నికల సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మతో కలిసి పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ సరళిని, నిర్వహణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు నమోదవుతున్న ఓటింగ్ శాతాన్ని అధికారులను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. యువత, మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా, నిర్భయంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పిందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో 80 శాతం వరకు పోలింగ్ నమోదు కావడం విశేషం.

వీల్‌చైర్లు లేకపోవడంతో వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు.!

మహానంది, పల్లె వెలుగు మహానంది ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం సాయంతో ఒక్కో అడుగూ వేస్తూ తీవ్ర ఇబ్బందులు







మండలంలోని 38 పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్లు కరవు కావడంతో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు వృద్ధులు, దివ్యాంగులకు అవస్థలు తప్ప లేదు. కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు అని ఆరోపించారు. కుటుంబ సభ్యులు, బంధువుల సహాయంతో కొందరు ఎత్తుకుని తీసుకెళ్లగా, మరికొందరు చేతికర్రల పడుతూ ఓటు వేయడానికి వచ్చారు. కనీసం కూర్చోవడానికి వీల్‌చైర్ కూడా లేకపోవడంతో పలువురు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం.

- డాక్టర్ మురళీకృష్ణ కార్డియాలజీ విభాగం, డాక్టర్ తనూజ ఫెర్టిలిటీ,గైనకాలజీ విభాగం ఏర్పాటు.
- ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ.
- అత్యాధునిక క్యాత్ ల్యాబ్ , గుండె ఆంజియో ప్లాస్టిక్ చికిత్సల వసతుల ఏర్పాటు: కార్డియాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గురువారం స్థానిక శ్రీనివాస్ నగర్ రైతు బజార్ సమీపంలో కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభమైంది. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ.ప్రముఖ ఇన్ ఫర్టిలిటీ, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ తనూజ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రిని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నాయకులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ తనూజ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో గుండె జబ్బులకు సంబంధించిన వైద్యానికి అవసరమైన అత్యాధునిక పరికరాలు, వసతులతో ఏర్పాటు చేశామని, గుండె జబ్బుల ఐసీయూ, క్యాత్ ల్యాబ్ సౌకర్యం ద్వారా యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి, గుండె బైపాస్ ఆపరేషన్లు చేయడానికి అస్కారం ఉంటుందని, నంద్యాల జిల్లా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తక్కువ ఖర్చుతో అందించాలన్నదే తమ ఆశయమని తెలిపారు.

తనూజ ఫెర్టిలిటీ సెంటర్ లో సంతాన లేమి తో బాధపడే వారికి ప్రత్యేక చికిత్స, స్త్రీ వ్యాధి చికిత్సలు, ప్రసూతి వైద్య వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవతో పాటు ఈ హెచ్ ఎస్ మరియు అన్ని రకాల ఇన్సూరెన్స్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కార్డియాలజిస్ట్ గా చంద్రశేఖర్, కన్నయ్య, కర్నూలు డిప్యూటీ



ఈ ప్రాంతంలో సుపరిచితుడైన డాక్టర్ మురళీకృష్ణ ఈ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ ఆస్పత్రి ద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. నంద్యాల జిల్లా ప్రజలు ఈ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ జఫరుల్లా, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ పనిల్ కుమార్, మహిళా విభాగం నాయకులు డాక్టర్ శైలజ,డాక్టర్ లలిత, డాక్టర్ షబ్నం, న్యూరాలజిస్ట్ డాక్టర్ జయకృష్ణ, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ నిత్యా జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుడైన డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ తనూజ లను లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సోమశేఖర రెడ్డి, డాక్టర్ సౌజన్య, డాక్టర్ హరిత, డాక్టర్ సాయి కృష్ణ,లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, కార్యదర్శి మేడా తహసిల్దార్ చంద్రకళ, సత్యవీడు సబ్ ట్రెజరీ ఆఫీసర్ రవి కుమార్, అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.



ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోండి

-వైఎస్సార్‌సీపీ నాయకులకు టీడీపీ కార్పొరేటర్ల హితవు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని కర్నూలు నగరపాలక సంస్థకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. టీడీపీ కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, సురేంద్ర, సుంకన్న, కృష్ణవేణి, లలితతో పాటు మాజీ కార్పొరేటర్ పామన్న తదితరులు గురువారం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 1వ తేదీన జరిగిన కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో 23వ వార్డు నుంచి టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆనంద్ 118 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైఎస్సార్‌సీపీ నాయకులు తమ అభ్యర్థే గెలిచారని, మంత్రి టీజీ భరత్ తన అధికారాన్ని ఉపయోగించి టీడీపీ అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటింపజేశారని ఆరోపణలు చేయడం సరికాదని ఖండించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థులు కూడా కొన్ని స్థానాల్లో ఓటమి పాలయ్యారని, అయినప్పటికీ ప్రజల తీర్పును గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాత్రం 23వ వార్డు అనవసర విమర్శలు చేయడం తమకు అలవాటు



విషయంలో మంత్రి టీజీ భరత్ పై అనవసరమైన విమర్శలు చేయడం తగదన్నారు. మంత్రి టీజీ భరత్ తన అధికారాన్ని ఉపయోగించి అభ్యర్థులను గెలిపించుకోవాలనుకుంటే అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించేవారని, వైఎస్సార్‌సీపీకి 11 స్థానాలు కూడా దక్కేవి కావని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ గెలిస్తే ఒకలా, ప్రత్యర్థి పార్టీ గెలిస్తే మరోలా మాట్లాడటం వైఎస్సార్‌సీపీ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. మంత్రి టీజీ భరత్ తమకు రాజకీయాల్లో హుందాతనంతో వ్యవహరించడం నేర్పించారని, ప్రత్యర్థులపై చేయలేదని తెలిపారు. తాము కూడా వైఎస్సార్‌సీపీ నాయకులపై ఎన్నో విమర్శలు చేయగలమని, కానీ ప్రజాస్వామ్య సంప్రదాయాలను గౌరవిస్తూ సంయమనం పాటిస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా వైఎస్సార్‌సీపీ నాయకులు 23వ వార్డు విజయం విషయంలో మంత్రి టీజీ భరత్‌పై చేస్తున్న విమర్శలను వెనక్కి తీసుకోవాలని, కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని సూచించారు. ఇకపై మంత్రి టీజీ భరత్‌పై అనవసరమైన విమర్శలు చేస్తే తగిన రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు.

మహానంది మండలంలో 76.91 శాతం పోలింగ్

పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు.





మహానంది,పల్లె వెలుగు మహానంది మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో 76.91 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి ఎస్. అబ్దుల్ రెహమాన్ గురువారం పేర్కొన్నారు.

మండలంలో 38 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఇతరులు03,మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.మహానంది మండలంలోని 11 ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా వాతావరణంలో ముగిశాయి.చంటి బిడ్డలతో వచ్చి బాలింతలు తమ ఓటు హక్కును పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సమస్యాత్మకంగా గుర్తించిన ఎన్నికల కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించారు. మహానంది ఎస్సై ఎల్. శివాంజల్ ఎన్నికల కేంద్రాలను స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు





30,176 ఓటర్లకు గాను 23,207 మంది ఓట్లు వినియోగించుకున్నారన్నారు. ఇందులో పురుషులు 11,156, మహిళలు 12,048, వినియోగించుకున్నారు.ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేసి, ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైంది

మహానంది, పల్లె వెలుగు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తిమ్మాపురం, బుక్కాపురం, గాజులపల్లె తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారులను కలిసి ఇప్పటివరకు ఎంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఏయే కేంద్రాల్లో పోలింగ్ ఏ విధంగా కొనసాగుతోంది, ఓటింగ్ శాతం ఎంత నమోదైందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలపై కూడా ఆరా తీశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.





వైస్సార్సీపీ నాయకుడు మృతి కి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 5,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలం లింగాల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు ఎరువ తిరుపేం రెడ్డి (వయసు 80 సంవత్సరాలు) అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఈ కార్యక్రమం లో సిద్ధంరెడ్డి రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప స్వాములకు అన్నదానం

బనగానపల్లె, నవంబర్ 5, పల్లెవెలుగు పట్టణ శివారులోని రవ్వలకొండ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అయ్యప్ప మాల వేసిన భక్తులకు గుండ్ల సింగవరం మాజీ



సర్పంచ్ కాటసాని రమా కాంత్ రెడ్డి అన్నదానం నిర్వహించారు. గురువారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అయ్యప్ప మాల వేసిన సుమారు 400 మంది కి అన్నదానము చేశారు.కాటసాని రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ రవ్వలకొండ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో 11 సంవత్సరాల నుండి మా అబ్బా క్రీ “శే కాటసాని శివారెడ్డి భక్తులకు నిత్య అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 11 సంవత్సరాల నుండి దేవస్థానానికి వచ్చే భక్తులకు నిరంతరంగా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్మ ఫోటో స్టూడియో నాగ రాజు, రాయల్ కూల్డ్రింక్స్ సుబ్బరాయుడు, చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు.

మూడు గ్రామాలలో చెదురుమొదురు ఘటనలు మినహా... 70.89శాతం పైగా పోలింగ్...

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలో గురువారం జరిగిన ఎంపిటిసి జడ్పిటిసి



ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 3 గ్రామాలలో చెదురుమొదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రుద్రవరం మండలంలో 14 ఎంపీటీసీ, 1 జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి 44 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన మండల పరిషత్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. 14 ఎంపీటీసీ ల స్థానాలు 1జడ్పిటిసి స్థానానికి సంబంధించి 44 పోలింగ్ కేంద్రాల పరిధిలో 37,974 మంది ఓటర్లు ఉండగా ఇందులో 26,923 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.89 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సందర్భంగా మండలంలోని కోటకొండ, పేరూరు, పెద్దకంబలూరు గ్రామాలలో ఉదయం పోలింగ్ ప్రారంభం అయిన వెంటనే పోలింగ్ కేంద్రాల వద్ద చెదురు మధురు ఘటనల మినహా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంతంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్టీవో



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 5: ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ గురువారం బండి ఆత్మకూరు మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని పెద్దదేవలాపురం, సంత జుటూరు, బండి ఆత్మకూరు పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల పనితీరును ఆయన పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వసతులను గురించి ఆర్డీవో ఆరా తీశారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్డిఓ వెంకట శివ వెంట తహసిల్దార్ పద్మావతమ్మ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రశాంతంగాదొర్నిపాడు మండలంలో 72 పోలింగ్

పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తిరిగిన మహిళలు

ఎస్పై పర్యవేక్షణలో భద్రంగ పోలింగ్ బాక్సులు పోలింగ్ కేంద్రాలకు తరలింపు

దొర్నిపాడు నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో గురువారం జరిగిన



జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో ప్రజలు వారి ఓటుహక్కునుప్రశాంతంగావినియోగించుకున్నారు, పోలింగ్ సరళి ప్రకారం మండలంలో 72 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు నాగరాజు, సావిత్రితెలిపారు,ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మండలంలో సుమారు 20వేల 459 ఓటర్లు ఉండగఅందులో 14,000 మంది పైగానేవారిఓటుహక్కువినియోగించుకున్నారని వారు తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దొర్నిపాడు ఎస్సై వరప్రసాద్ తన సిబ్బందితో గట్టి పోలీసు బంధం వస్తు ఏర్పాటు చేశారని వారు తెలిపారు,ఓటర్లు వారి ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలోవేసుకున్నారనివారు తెలిపారు, మండల స్థాయి అధికారులు ఓటర్లు పాల్గొన్నారు

జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి ప్రశాంతంగా ప్రారంభమైన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

కానాల గ్రామంలోని ఓటింగ్ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలం కానాల గ్రామంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ 1 , ఎంపీటీసీ 2 ఎన్నికల సరళిని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎ.వి. సుబ్బారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన నేతలు, టీడీపీ పోలింగ్ ఏజెంట్లకు మరియు శ్రేణులకు పలు విలువైన సూచనలు చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి హౌస్ అరెస్ట్‌పై తీవ్ర అభ్యంతరం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మరియు వారి కుమారుల కు ఎలాంటి ఆంక్షలు లేకుండా పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తుంటే, తనను మాత్రం హౌస్ అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి ఫరూక్‌కు మరియు వారి కుమారులకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక అనుమతులు ఏమైనా ఇచ్చారా? ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరో న్యాయమా? అని పోలీసుల తీరుపై నిలదీశారు. ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన హక్కులు ఉండాలని, ఎన్నికల సమయంలో అధికార పార్టీకి ఒక విధంగా, ప్రతిపక్షానికి మరో విధంగా వ్యవహరించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.

మహానంది మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి నేపథ్యంలో ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ముందస్తు జాగ్రత్తలు





బుక్కాపురం, మహానంది, అల్లినగరం, గోపవరం, సీతారామపురం, మసీదుపురం, గాజులపల్లె పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఏఎస్పి సుస్మిత పరిశీలించారు.అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ



తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఎవరూ నిర్లక్ష్యం, అలసత్వం వహించకుండా సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేరుకునేంత వరకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

పర్యావరణం జీవనశైలి పై అవగాహన.

రుద్రవరం. పల్లె వెలుగు: పర్యావరణం జీవనశైలి కార్యక్రమం నిర్వహించారు.



అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం. నంద్యాల టైగర్ ప్రాజెక్ట్,డిప్యూటీ డైరెక్టర్
సి. చైతన్య కుమార్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్. రుద్రవరం అటవీరేంజ్ అధికారి ఎస్. మూర్తుజా వలీ ఆధ్వర్యంలో రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ లోని ఈ ఎం సి చెక్ పోస్ట్ (చీతల్ బేస్ క్యాంప్)వద్ద "బ్రిక్స్ -- పర్యావరణం కోసం జీవనశైలి లైఫ్ అనే అంశంపై అవగాహన ఈ కార్యక్రమంలో రేంజ్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు మరియు దేవస్థానం సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 5వ రోజు భాగంగా అహోబిలం కు వచ్చు భక్తాదులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని తెలియజేస్తూ వారికి గుడ్డ సంచులను మరియు పేపర్ కవర్లను పంపిణీ చేశారు. అదేవిధంగా భక్తాదులు తెచ్చిన ప్లాస్టిక్ ను మరియు ప్లాస్టిక్ వాటర్ బాటిల్లను వారి నుండి కలెక్ట్ చేయడమైనది. అదేవిధంగా వృధా నీటిని అరికట్టాలని అంటే పబ్లిక్ టాప్స్ ను లీకేజ్ ని నివారించడం మరియు అనవసరంగా నీటిని వృధా చేయడం వంటివి చేయకూడదని తెలియజేయడమైనది. అంతేకాకుండా, ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఇ-వేస్ట్) తగ్గింపు యొక్క ప్రాముఖ్యతను కూడా తెలియజేయడమైనది.
ప్రతిరోజూ మన జీవితంలో చిన్నవి అయినప్పటికీ అర్థవంతమైన మార్పులను అలవర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రకృతిని రక్షించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి తోడ్పడగలరని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్. అన్వర్ హుస్సేన్, దేవస్థానం సీఈవో
రంగరాజన్ దేవస్థానం సిబ్బంది, సెక్షన్ ఆఫీసర్లు పి. మబూఖాన్, టి. రామకృష్ణ, జి. శ్రీనివాసులు వి. జేమ్స్ పాల్. బీట్ ఆఫీసర్లు నాగ హుసేనయ్య, నరసింహారెడ్డి ప్రొటెక్షన్ వాచర్లు.
రేంజ్ సిబ్బంది మరియు దేవస్థానం సిబ్బంది చురుకైన భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర జీవనంపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

హమ్మయ్య! ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయ్ !

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ల నవంబర్ 5:









ఏదో జరుగుతుంది! ఏదో జరగబోతోంది! అన్న ఊహాగానాలకు తెరపడే విధంగా బండి ఆత్మకూరు మండలంలో గురువారం జరిగిన ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 14 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి అభ్యర్థిత్వానికి జరిగిన ఎన్నికలు ఎవరు ఊహించని విధంగా ప్రశాంతంగా జరగడంతో అధికార యంత్రాంగం తో పాటు, ప్రత్యేకించి పోలీసు యంత్రాంగం హమ్మయ్య! అనే రీతిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రామాలలో స్వల్ప సంఘటనలు మినహాయించి ఇలాంటి సంఘటనలు మండలంలో చోటు చేసుకోకపోవడం విశేషం. ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం పూటనే ప్రజలు అన్ని గ్రామాలలో ఓటు వేసేందుకు ఉత్సాహం కనబరిచారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేకంగా బారికెడ్లను ఏర్పాటుచేసి, ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. సమస్యాతక గ్రామాలైన ఈర్నపాడు కడమల కాలువ సంత జూటూరు, లింగాపురం గ్రామాలలో పోలీసులు ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, ఏ ఎస్ పి సుస్మిత రంగనాథన్ పర్యవేక్షణలో గ్రామాలలో పోలీసులు పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి పరిశీలించారు. ప్రజలు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు వచ్చిన పరిస్థితులలో ఎలాంటి ఆరోగ్య పరిస్థితులను ఎదుర్కొనకుండా ఉండేందుకు బండి ఆత్మకూరు, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న 42 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఎస్ఐ జగన్మోహన్ గ్రామాలలో పర్యటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 38,380 మంది ఓటర్లు ఉండగా 30, 793 మంది పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలావతి మండలంలోని పలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలలో హాజరైన సిబ్బందికి ఎలాంటి సౌకర్యాలు కలగకుండా , ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించడంతో పోలీస్ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష ఇచ్చారు. ఎన్నికలవ్యయ ప్రత్యేక పరిశీలకురాలు శ్యామల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

భారత వైమానిక దళంలో అగ్నివీర్‌వాయు, ఎయిర్‌మెన్‌గా యువతకు ఉజ్వల ఉద్యోగావకాశాలు.

-డిసెంబర్ 6న నంద్యాలలో భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

-16 నుంచి 22 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలి.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న భారత వైమానిక దళంలో యువతకు లభించే ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 6వ తేదీన నంద్యాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారత వైమానిక దళానికి చెందిన 12వ ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ ప్రతినిధులు శేఖర్, నిధీష్‌లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారిని కలిసి, డిసెంబర్ 6న నంద్యాలలో నిర్వహించనున్న యువత అవగాహన కార్యక్రమానికి సంబంధించిన అధికారిక అనువైన వేదిక కేటాయించడం, జిల్లాలోని కళాశాలల నుంచి విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయడం, విస్తృత ప్రచారం కల్పించడం, పోలీసు బందోబస్తుతో పాటు వైద్య, అగ్నిమాపక సిబ్బందిని అందుబాటులో ఉంచడం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం సహకరించాలని ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.



ఈ అవగాహన కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు భారత వైమానిక దళంలోని ఉద్యోగావకాశాలు, అర్హతలు, ఎంపిక విధానంపై స్పష్టమైన అవగాహన కలగడంతో పాటు, దేశ రక్షణలో భాగస్వాములయ్యే దిశగా ప్రోత్సాహం లభించనుందని కలెక్టర్ తెలిపారు.

వినతిపత్రాన్ని సమర్పించారు.
కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు

నంద్యాల పట్టణాన్ని గ్రీన్ సిటీగా మార్చాలి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 . (పల్లె వెలుగు):నంద్యాల కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశ ముఖ్య లక్షణం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థికి మరియు కౌన్సిలర్లకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసినందున అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని మౌలానా షేక్ మొహమ్మద్ ఇద్రిస్ తెలిపారు.పట్టణంలో గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ నంద్యాల అభివృద్ధికి మీరందరూ కృషి చేయాలని కోరడం జరిగింది.చింతల మోహన్ రావు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గెలిచిన రెండు పార్టీల అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలకు అతీతంగా నంద్యాల పట్టణాన్ని గ్రీన్ సిటీగా మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ నాయకులు నంద్యాల పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కరాటే బాలకృష్ణ గులాం హుస్సేన్ పఠాన్ సల్మాన్ ఖాన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను తరిమికొడదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం!

-- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఘనంగా 'బ్రిక్స్' సుస్థిర జీవనశైలి వారోత్సవాలు
-- క్షేత్రస్థాయిలో ఏపీపీసీబీ చైతన్య రథం.. రైతు బజార్లు, ఆసుపత్రుల్లో ప్రత్యేక సదస్సులు
-- హోరెత్తిన 'మేరీ లైఫ్' ప్రతిజ్ఞ.. ప్రజలకు ఉచితంగా వస్త్ర సంచుల పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భావితరాల భవిష్యత్తుకు పెను ముప్పుగా మారిన 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్' మహమ్మారిని సమూలంగా తరిమికొట్టాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఆ్రాజాబీ) పిలుపునిచ్చింది. రాష్ట్ర బోర్డు ఆదేశాలతో ఏపీపీసీబీ కర్నూలు ప్రాంతీయ, జోనల్ కార్యాలయాలు మరియు జోనల్ ప్రయోగశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 'బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు' (దీ=xజూ ాబర్ఘిఅఖిఎశ్రీవ ాఅటవర్ఎశ్రీవ ఔవవన) పండుగ వాతావరణంలో జరిగాయి.

రైతు బజార్లలో మార్మోగిన చైతన్య నాదం:
నగరంలోని రైతు బజార్లలో సాధారణ వినియోగదారులు, వ్యాపారుల సమక్షంలో విస్తృత చైతన్య సదస్సులు చేపట్టారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్ (కర్నూలు మెల్విన్ జోన్స్), వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పాటు కళాజాతర బృందం తమ ఆటపాటలతో ప్లాస్టిక్ రహిత జీవనంపై ప్రజల్లో స్ఫూర్తి నింపాయి.

ప్రత్యామ్నాయాలే మన రక్షాకవచం --ఆ్రాజాబీ ఈఈ:
కార్యక్రమంలో ఏపీపీసీబీ కార్యనిర్వాహక ఇంజనీర్ (జుజు) మాట్లాడుతూ.. ఒక్కసారి వాడి పారేసే బదులుగా చెక్క స్పూన్లు, విస్తరాకులు, స్టీల్ పాత్రల వంటి పునర్వినియోగ వస్తువులను వాడాలని సూచించారు.






ఆసుపత్రులు, కార్యాలయాల్లో 'మేరీ లైఫ్' ప్రతిజ్ఞ:
కర్నూలు నగరంలోని మెడికవర్, శ్రీ చక్ర ఆసుపత్రులతో పాటు ఏపీపీసీబీ జోనల్ కార్యాలయంలో వైద్యులు, సిబ్బంది భాగస్వామ్యంతో ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ అనుకూల జీవనశైలి కోసం అందరిచేత 'మేరీ లైఫ్' (వీవతీఅ ాఅఖీజు) ప్రతిజ్ఞ చేయించి, వారికి ఉచితంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడూ ప్లాస్టిక్‌కు స్వస్తి పలికి, ప్రకృతిహిత మార్గంలో నడవాలని అధికారులు కోరారు.

ప్లాస్టిక్ భూగర్భ జలాలను, నేలను విషతుల్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు సంతలకు, మార్కెట్లకు వెళ్లే సమయంలో ఇంట్లో నుంచే వస్త్ర సంచులు వెంట తీసుకెళ్లడం దినచర్యగా మార్చుకోవాలన్నారు. ప్లాస్టిక్‌కు

గోడల హనుమంతరాయుడిని దర్శించుకున్న నూతన కార్పొరేటర్ పూల శివశంకర్

41వ వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనిది: పూల శివశంకర్
వార్డు సమగ్ర అభివృద్ధే ధ్యేయం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ 41వ వార్డు నుంచి



కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించిన పూల శివశంకర్, గెలుపొందిన అనంతరం మొట్టమొదటిసారిగా స్థానిక శ్రీ గోడల హనుమంతరాయుడి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అర్చనలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు.
ఈ సందర్భంగా పూల శివశంకర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో గెలిపించిన 41వ వార్డు ప్రజలకు, ఆశీస్సులు అందించిన దైవానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సేవలందిస్తానని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు నరసింహయ్య ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రుడుతో పాటు పలువురు స్థానిక నాయకులు, అభిమానులు మరియు భక్తులు పాల్గొన్నారు.

15వ వార్డు తెదేపా అభ్యర్థి

ఎస్ .మహబూబ్ బాషా గెలుపు ఓటర్ మహాశయులకే అంకితం.....,
నేను వార్డులో సేవకుడిని వార్డు ప్రజలు నమ్మకంతో
బాధ్యతనుఅప్పగించారు
వారి నమ్మకాన్ని
వమ్ము చేయను అభివృద్ధికి
పట్టం కట్టారు.....,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 5 15వ వార్డులో వార్డులో తెదేపా పార్టీ అభ్యర్థి ఎస్. మహబూబ్ బాషా, 237 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు. ఈ గెలుపు తనది కాదంటూ ఓటర్ మహాశయులకు అంకితం అంటూ హితువు పలికారు. నేను వార్డులో ప్రజల సేవకుడిని మాత్రమే అని అన్నారు. ప్రజలు నన్ను నమ్మి వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమని నమ్మకంతో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులకు, పట్టం కట్టారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సేవకుడిగా ఎమ్మినూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జగనేశ్వర రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి తన వంతు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. వార్డులో డ్రైనేజీ సమస్యను, రోడ్ల సమస్యను, త్రాగునీటి సమస్యను, రాధాకృష్ణ కాలనీ, మునెప్ప నగర్, పంపనగౌడ్ కాలనీలలో యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరిస్తానని, ప్రజలు ఇచ్చిన తీర్పుతో తన ఇతను బాధ్యతను మరువలేనని, వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను



తప్పకుండా నెరవేరుస్తానని, నా కర్తవ్యాన్ని నా లక్ష్యాన్ని చేరుకునే వరకు ముందుకు అడుగు వేయడం తప్ప, వెనకడుగు వేసే తేలేదన్నారు. నాకు ఈ వార్డులో తెలుగుదేశం పార్టీ, వైసీపీ పార్టీ, స్వతంత్ర అభ్యర్థి, త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ తెదేపాకు 237 ఓట్ల మెజార్టీ, ఇచ్చి గెలిపించిన, వార్డు ప్రజలకు, ఓటర్ మహాశయులకు, ఉద్యోగస్తులకు, పేరుపేరునా పాదాభివందనాలు , నా గెలుపుకు కృషిచేసిన, కార్యకర్తలకు, నాయకులకు, ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులకు, నన్ను నమ్మి ఎమ్మిగనూరు శాసనసభ్యులు, కౌన్సిలర్ టికెట్ ఇచ్చి, బీఫామ్ ఇచ్చి, ఆశీర్వదించిన, బీవి జయనేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, చంద్రశేఖర్ కు పాదాభివందనాలు తెలియజేస్తూ, కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

చెంచులక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి టీజీవీ గ్రూప్ తరఫున రూ.10 లక్షల విరాళం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భక్తి, దైవ సంకల్పంతో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సొంత డబ్బులతో వైభవంగా నిర్మించడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,



ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని శ్రీ చెంచులక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన విశేష అభిషేకము, మూలమంత్ర హోమము, హారతి, తీర్థ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం వెనుక నిర్వాహకుల సంకల్పం, పట్టుదల ఎంతో గొప్పవని అన్నారు. వారి దృఢ సంకల్పం వల్లే ఇంత అద్భుతమైన ఆలయ నిర్మాణం పూర్తయిందని కొనియాడారు. ఇలాంటి గొప్ప ఆలయ నిర్మాణం కర్నూలులో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టీజీవీ గ్రూప్ తరఫున ఆలయానికి రూ.10 లక్షల విరాళాన్ని మంత్రి అందజేశారు. మంచి కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తమ టీజీవీ గ్రూప్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. కర్నూలులో ఇంత గొప్ప ఆలయం నిర్మాణం కావడం నగర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రజలందరూ ఈ ఆలయాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

పొదుపు మహిళల సొమ్మును దిగ మింగిన

మహిళా రిసోర్స్ పర్సన్

పొదుపు సంఘాలలో మహిళలు రుణాలు తీసుకున్న సమయంలో, తిరిగి వాటిని చెల్లించేందుకు ప్రతినెల ఓ మహిళా సంఘం సభ్యురాలికి నగదు అందజేసి బ్యాంకులో చెల్లించడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. కేవలం సంఘ సభ్యుల పై నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని సభ్యులు తోటి సభ్యురాలికి నగదు అందజేస్తూ ఉంటారు. ఇక్కడ మాత్రం ఇందుకు భిన్నంగా జరిగింది. ప్రతినెల తాము చెల్లిస్తున్న నగదు సొమ్మును ఒక రిసోర్స్ పర్సన్ మహిళ బ్యాంకులో నగదు చెల్లించకుండా తన బుట్టలో వేసుకుంటూ తోటి సభ్యులకు టోపీ వేసింది. సదర్ సభ్యులు బ్యాంకుకు వెళ్లి విచారిస్తే సదరు రిసోర్సు పర్సన్ అవినీతి భాగవతమంతా బయటపడింది ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.....


పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా కేంద్రంలో మహిళా రిసార్ట్స్ పర్సన్ మోసం బట్టబయలైంది. నంద్యాల జిల్లా కేంద్రంలో సాయిబాబా నగర్ ఏరియాలో పొదుపు మహిళా గ్రూపులో ఒక పొదుపు మహిళ అకౌంటును కెనరా బ్యాంక్ అధికారులు హోల్డ్ లో పెట్టడం జరిగింది. పొదుపు మహిళ అకౌంటు హోల్డ్ లో ఉండడంతో బ్యాంకు అధికారులను సంప్రదించగా మీరు తీసుకున్న పొదుపు లోను కట్టడం లేదని అందువలన మీ యొక్క అకౌంటును హోల్డ్ లో పెట్టడం జరిగిందని బ్యాంక్ అధికారులు తెలపడం జరిగింది. మహిళ కంగుతిని తోటి పొదుపు మహిళల లీడర్ల వద్దకు పరిగెత్తడం జరిగింది. జరిగిన విషయం లీడర్లకు తెల్పగా లీడర్లు ప్రతినెల డబ్బులు బ్యాంకుకు చెల్లిస్తున్నామని తెలపడం జరిగింది. మహిళలు తీసుకున్న లోను విషయములు లోతుగా పరిశీలిస్తే , పొదుపు మహిళలు తీసుకున్న లోన్ అమౌంట్ కట్టని విషయం వెలుగులోకి వచ్చింది. పొదుపు మహిళలు తీసుకున్న లోన్ అమౌంట్ ఒక ఆర్పి కి బ్యాంకులో అమౌంట్ కట్టాలని ఆర్పి చేతికి ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందని గ్రూప్ లీడర్లు తెలిపారు. ఇదే అదునుగా భావించిన ఆర్పి తన చేతివాటంతో లక్షల డబ్బులు పోగు చేసుకున్నది. పొదుపు గ్రూపు సభ్యులు కెనరా బ్యాంకులో లోన్ తీసుకొని లోన్ డబ్బులు సభ్యులతో పాటు లీడర్లు కూడా పొదుపు లోన్ కు కట్టవలసిన డబ్బులు తీసుకువెళ్లి ఆర్పి కి ఇవ్వడం జరిగింది.

అర్పి డబ్బును బ్యాంకులో పొదుపు మహిళలు తీసుకున్న లోన్ అమౌంట్ కట్టకుండా తన వ్యక్తిగత అవసరాలకు వాడుకొని తోటి పొదుపు గ్రూప్ మహిళా సభ్యులకు లేనిపోని తిప్పలు పెట్టిందని గ్రూప్ సభ్యులు ఆరోపిస్తున్నారు.

పొదుపు మహిళల డబ్బులు 100 కాదు, 200 కాదు కొన్ని లక్షల్లో పొదుపు మహిళల డబ్బులను రిసోర్స్ పర్సన్ వాడేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. పొదుపు లీడర్లు, మహిళలు ఆర్ పి కి డబ్బులు అడగాలన్న ఆర్పి దెబ్బకు భయపడి అడగలేక పోతున్నారని, ఆర్ పి కి పై స్థాయి నుండి కింది స్థాయి వరకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ,మీరు ఎవరైనా నా జోలికి వస్తే మీ అంతు చూస్తా అని పొదుపు మహిళలకు భయభ్రాంతులకు గురిచేస్తుందని గ్రూపు లీడర్లు తెలిపారు. ఇదే ఆర్పి ఒక్కసారి కొన్ని గ్రూపుల డబ్బులు లక్షల్లో వాడేసుకుని బ్యాంకులు జమ చేయకపోవడంతో పొదుపు మహిళలంతా ఆర్పీని నిలదీయగా ఆర్పి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని మీ పేర్లు రాసి చస్తానని మహిళలకు భయభ్రాంతులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయని పొదుపు మహిళలు అంటున్నారు. ఆర్పి దెబ్బకు పొదుపు మహిళ సభ్యులు భయపడిపోయి డబ్బులు అడగడమే మానేసినట్లు తోటి మహిళా సభ్యులు చర్చించుకుంటున్నారు.

నకిలీ ఆర్పి చేసిన మోసాలను సంబంధిత అధికారులకు పొదుపు మహిళలు ఫిర్యాదు చేసిన ఆర్పి దెబ్బకు భయపడి అధికారులు కూడా ఆర్పి పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితురాలు తెలిపారు. ఆర్పి అక్రమ దందా వెనుక ఒక సీఈవో అండదండలు పుష్కలంగా ఉండడంతోనే, ఆర్పి ఇలా మహిళా గ్రూపులకు మోసాలకు పాల్పడుతూ గ్రూప్ సభ్యులకు ఇబ్బందులు గురిచేస్తుందని మహిళలు తెలిపారు. ఆర్ పి విషయం అధికారుల వద్దకు తీసుకువెళ్లగా ఆర్ పి ని కొన్ని సంవత్సరాల కింద ఆర్పి నుంచి తొలగించామని ఆర్ పి కి పొదుపు మహిళల ఆఫీసుకు ఎటువంటి సంబంధం లేదని అధికారులు ఆర్పి గురించి బట్ట బయలు చేశారు. ఆర్పీ గా ఆ మహిళను తొలగించినప్పటికి ఆర్పీగా చలామణి అవుతుందని అధికారులు తెలిపారు. పొదుపు గ్రూపులో మోసాలకు పాల్పడుతూ, పొదుపు గ్రూపు డబ్బులు బ్యాంకులో కట్టకుండా డబ్బులు వాడేసుకున్న నకిలీ ఆర్ పి పై జిల్లా అధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకో వాలని, మోసపోయిన పొదుపు మహిళలకు న్యాయం చేయాలని మహిళలు కోరుతున్నారు. పొదుపు మహిళలకు



మోసం చేసిన ఆర్ పి పేరుతో పాటు, సి ఓ పేరు , ఆర్పి పై వ్రాతపూర్వకముగా ఫిర్యాదు చేసిన, ఫిర్యాదు పై స్పందించని అధికారుల పేర్లు, ఆర్ పి గా చలామణి అవుతూ ఇంకొన్ని గ్రూపులలో దిగమింగిన డబ్బుల గురించి పల్లె వెలుగు పత్రిక లోతుగా అధ్యయనం చేసి పాఠకుల ముందరికి త్వరలో పల్లె వెలుగులు దిన పత్రికలో ప్రచురించి పాఠకుల ముందుకు తెస్తామని పల్లె వెలుగు దినపత్రిక తెలుపుతుంది.

బ్యాంకు అధికారులు ఎటువంటి నోటీసు ఇవ్వలేదు.

నా అకౌంట్ హోల్డ్ లో పెట్టారు బాధితురాలు.

కెనరా బ్యాంక్ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నా పర్సనల్ అకౌంట్ ను హోల్డ్ లో పెట్టారని బాధితురాలు తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ పొదుపు మహిళ గ్రూప్ సభ్యులు చేసిన తప్పుకు నాకు బ్యాంక్ అధికారులు నా పర్సనల్ అకౌంట్ ను హోల్డ్ లో పెట్టి చాలా ఇబ్బందులు గురి చేస్తున్నారని బాధితురాలు తెలిపారు. బ్యాంకులో సంబంధిత అధికారులను అడగగా అధికారులు పొంతనలేని లేని సమాధానాలు చెపుతూ నిర్లక్ష్యముగా సమాధానం చెబుతూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని బాధితురాలు తెలిపారు. బ్యాంకు అధికారులు పొదుపుకు సంబంధించిన అకౌంట్ హోల్డ్ లో పెట్టాలి కానీ, నా పర్సనల్ అకౌంట్ హోల్డ్ లో పెట్టడం ఎంతవరకు సబబు అని అన్నారు. గ్రూపు సభ్యులు లోను అమౌంట్ కట్టకపోతే గ్రూపులో ఉన్న సభ్యులందరికీ లీగల్ గా నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవాలి తప్ప, నా యొక్క పర్సనల్ అకౌంట్ హోల్డ్ లో పెట్టడం చాలా అన్యాయం అని తెలిపారు. పొదుపు సంఘం సంబంధించిన అధికారులు నా యొక్క పర్సనల్ అకౌంట్ కెనరా బ్యాంకులో హోల్డ్ లో నుండి తొలగించాలని కోరారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది..

నందవరం, పల్లె వెలుగు నవంబర్ 5 ఆంధ్రప్రదేశ్ గ్రామంలో కనకవీడు , నాగలదిన్నె, పొనకల దీన్నే



రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు ,గురుజాల ,నందవరం , ముగితి , పెద్దకొత్తిలి, నియోజకవర్గంలో నందవరం మండలంలో వివిధ హాలహర్వి, మాచాపురం,

పూల చింత సోమల గూడూర్ , ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికల పోలింగ్ సజావుగా సాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సాయంకాలం 5 గంటల వరకు పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా ఓటు వేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. నందవరం మండలం మొత్తం ఓటర్ల సంఖ్య 48,వేల 111 మంది ఉండగా తమ ఓటు హక్కును 34 వేల 327 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని మండలం మొత్తం ఓటింగ్ శాతం 71. 35 శాతం వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు.

పేదరికం నిర్మూలన గణాంకాల గారడీ నా?

పేదరికం నుంచి కోట్లాది మంది ప్రజలు బయటపడటం ఏ ప్రభుత్వానికైనా గర్వకారణమే. అయితే పేదరిక నిర్మూలనపై ప్రభుత్వాలు ప్రకటించే విజయాలను రాజకీయ ప్రచారంగా కాకుండా, స్వతంత్ర గణాంకాల వెలుగులో పరిశీలించాలి. ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల నుంచి పన్నెండేళ్ల కాలంలో దేశంలో 50 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని ప్రకటించడం కూడా అటువంటి పరిశీలనకు అర్హమైనదే. ఈ ప్రకటనలో కొంత వాస్తవం ఉన్నప్పటికీ, పేదరికాన్ని కొలిచే ప్రమాణాలు, గణాంకాల కాలపరిమితి, ప్రజల వాస్తవ జీవన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా దీనిని సంపూర్ణ విజయంగా ప్రధానమంత్రి అభివర్ణించడం సరికాదు. ప్రధాని ప్రకటనకు ఆధారంగా చూపిన ప్రపంచ బ్యాంకు నివేదికను నిశితంగా పరిశీలిస్తే ఒక ముఖ్యమైన విషయం బయటపడుతుంది. ప్రపంచ బ్యాంకు 2025 ఏప్రిల్ లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2011--12లో రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ వినియోగంతో జీవిస్తున్న వారి జనాభా 16.2 శాతంగా ఉండగా, 2022--23 నాటికి అది 2.3 శాతానికి తగ్గింది. ఈ ప్రమాణం ప్రకారం సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారు. ఇది గణనీయమైన పురోగతే. కానీ 50 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని ఈ నివేదిక నిర్ధారించలేదు. (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) ఇక్కడే ప్రధాని ప్రకటనలోని గణాంకాల విశ్వసనీయత పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ప్రపంచ బ్యాంకు 2025 జూన్‌లో అంతర్జాతీయ పేదరిక ప్రమాణాలను సవరించింది. 2017 కొనుగోలు శక్తి సమానత్వం (పర్చేజింగ్ పవర్ పారిటీ -- పీపీపీ) ఆధారంగా ఉన్న రోజుకు 2.15 డాలర్ల ప్రమాణాన్ని, 2021 పీపీపీ ఆధారంగా 3 డాలర్లకు పెంచింది. అల్పాదాయ మధ్యతరగతి దేశాలకు రోజుకు 4.20 డాలర్లను కొత్త పేదరిక ప్రమాణంగా నిర్ణయించింది. ఈ మార్పు కేవలం డాలర్ విలువ మార్పు కాదు; వివిధ దేశాల్లో వస్తువులు, సేవల ధరలను పరిగణనలోకి తీసుకునే విధానంలోనూ మార్పు. అందువల్ల పాత, కొత్త ప్రమాణాల గణాంకాలను కలిపి ఒకే విజయగాథగా చెప్పడం శాస్త్రీయం కాదు. ప్రపంచ బ్యాంకు 2025 అక్టోబరు పేదరిక నివేదిక మరింత విస్తృతమైన చిత్రాన్ని చూపుతోంది. రోజుకు 3 డాలర్ల ప్రమాణం ప్రకారం భారతదేశంలో పేదరికం 2011--12లో 27.1 శాతం ఉండగా, 2022--23లో 5.3 శాతానికి తగ్గింది. అయితే మధ్యాదాయ దేశాలకు వర్తించే రోజుకు 4.20 డాలర్ల ప్రమాణం ప్రకారం పేదరికం 57.7 శాతం నుంచి 23.9 శాతానికి పడిపోయింది. అంటే 2022--23 నాటికీ సుమారు 34.23 కోట్ల మంది ఈ ప్రమాణం ప్రకారం పేదరికంలోనే ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 27.7 శాతంగా, పట్టణ ప్రాంతాల్లో 14.3 శాతంగా ఉంది. పేదరికం తగ్గిందన్నది నిజమే అయినా, దాని తీవ్రత, విస్తృతి ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయని ప్రపంచ బ్యాంకు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, నీతి ఆయోగ్ 2024 జనవరిలో విడుదల చేసిన బహుముఖ పేదరిక సూచీ (మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ -- ఎం.పి.ఐ.) చర్చాపత్రం ప్రకారం, 2013--14లో 29.17 శాతంగా ఉన్న బహుముఖ పేదరికం 2022--23 నాటికి 11.28 శాతానికి తగ్గింది. ఈ కాలంలో 24.82 కోట్ల మంది బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారని అంచనా వేసింది. అయితే ఇందులో 2013--14, 2022--23 సంవత్సరాలకు సంబంధించిన సంఖ్యలు ప్రత్యక్షంగా నిర్వహించిన ఒకే రకమైన సర్వేల ఫలితాలు కావు. అందుబాటులో ఉన్న జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేల ఆధారంగా అంచనా వేసిన సంఖ్యలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా, బహుముఖ పేదరికం, ఆదాయ లేదా వినియోగ ఆధారిత తీవ్ర పేదరికం రెండూ వేర్వేరు కొలమానాలు. ఈ రెండు గణాంకాలను కలిపి 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పడానికి వీల్లేదు. ఈ ప్రకటన సత్యదూరం కాదా? పేదరిక నిర్మూలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పాత్రను తక్కువగా అంచనా వేయలేం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు, స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి కనెక్షన్లు, ఉజ్వల యోజన ద్వారా వంటగ్యాస్, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత ఆహారధాన్యాల పంపిణీ

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

హైదరాబాదు నవంబర్ 5 జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం సరైంది కాదని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అధ్యక్షతన, బుధవారం సాయంత్రం, బిహెచ్ఇఎల్ లోని శుభం ప్రెస్టేజ్ గార్డెన్లో జరిగిన ఈ సమావేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పరిష్కార మార్గాలపై పలు తీర్మానాలను ఆమోదించింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై సమావేశం హర్షం వెలిబుచ్చింది. అయితే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరించడానికి సత్వర చర్యలు చేపట్టాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. అలాగే చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న హెల్త్ కార్డుల సమస్యను కూడా పరిష్కరించాలని కోరింది. ఆరోగ్య పథకం అమలు కాకపోవడంతో జర్నలిస్టుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని సమావేశం కోరింది. గత ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేసినప్పటికీ కొంత కాలానికే నిలిచిపోయిందని, దీంతో గడిచిన పదేళ్ళలో అనారోగ్యానికి గురై, ప్రమాదాల్లో దాదాపు 500 మంది జర్నలిస్టులు అకాల మరణానికి గురైనట్లు సమావేశం విచారణ వ్యక్తం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులకు ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించినప్పటికీ జర్నలిస్టుల పట్ల జాప్యం చేయడం సరైంది కాదని సమావేశం అభిప్రాయపడింది. అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు భరించలేనంత అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందే పరిస్థితి నెలకొందని సమావేశం విచారం వ్యక్తం చేసింది. వెంటనే ఈ సమస్యపై ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చొరవ చూపి జర్నలిస్టులకు వెంటనే హెల్త్ కార్డులు జారీ చేయాలని సమావేశం కోరింది. తాము అధికారంలోకి వస్తే మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణ సహాయంగా ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు అందిస్తామని ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని సమావేశం సూచించింది. జర్నలిస్టుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆదుకోవడానికి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఇస్తున్న నెలసరి పెన్షన్ మొత్తాన్ని బాధిత కుటుంబ పోషణను దృష్టిలో పెట్టుకొని కనీసం పదివేల రూపాయలకు పెంచాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. అలాగే ఏక మొత్తంలో చెల్లించే లక్ష రూపాయలను రెండు లక్షల రూపాయలకు పెంచాలని తెలంగాణ మీడియా అకాడమీ సమావేశం కోరింది. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ.మాజీద్ జాతీయ ఉపాధ్యక్షులు వై నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు కే. సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే మహిళా విభాగం నాయకులు కళ్యాణం రాజేశ్వరి, అత్తలూరి అరుణ, తెలంగాణ రాష్ట్ర చిన్న మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.ఎన్.హరి, తెలంగాణ వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హరీష్, గౌరవాధ్యక్షులు నాగరాజు లతోపాటు టియుడబ్ల్యూజే కార్యవర్గం, 29 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఎమ్మెల్యే నాని

● స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ చేసిన అరాచకాలు దారుణం ● చంద్రగిరి వైసీపీ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

పల్లె వెలుగు విలేకరి (చంద్రగిరి, నవంబర్ 05, గురువారం) : స్థానిక ఎంపిటిసి ఎన్నికల్లో గురువారం చంద్రగిరి, పాకాల మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ నేతలు రిగ్గింగ్‌కు పాల్పడి దొంగ ఓట్లకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో రిగ్గింగ్‌కు నిరసనగా ఆయన పాకాల, చంద్రగిరి జెడ్పీటీసీ అభ్యర్థులతో కలసి టవర్‌క్లాక్ వద్ద నిరసనకు దిగారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్నికల్లో టీడీపీ నేతలు చేసిన దౌర్జన్యాలు, దొంగ ఓట్లపై అంబేడ్కర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆపై రోడ్డుపై బైఠాయించి రిగ్గింగ్‌కు వ్యతిరేకంగా నిరసకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రగిరి, పాకాల మండలాల్లో ప్రజాస్వామ్యం పూర్తిగా అపహాస్యం పాలైందని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలోని దాదాపు 90 శాతం బూతుల్లో యథేచ్ఛగా రిగ్గింగ్ సాగిందని ఆరోపించారు. చంద్రగిరిలోని ఆరు పోలింగ్ బూతులను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. చివరకు జెడ్పీటీసీ అభ్యర్థి తమ ఈ



కుటుంబ సభ్యులతో కలిసి కూడా ఓటు వేసుకోలేని దయనీయమైన దుస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొటాల, నరసింగాపురం, అరిగల వారిపల్లి గ్రామాల్లో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని మోహిత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఘోరమైన అన్యాయం జరగడం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్యే నానికు కనీస నైతిక హక్కు ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జరిగిన ఈ ప్రజాస్వామ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, అక్రమాలపై ప్రజల వద్దకే వెళ్లి తేల్చుకుంటామని హెచ్చరించారు.

రీ పోలింగ్ జరపాలంటూ డిమాండ్

టీడీపీ నేతలు బూత్ క్యాప్చర్ చేసి భారీగా చేసిన రిగ్గింగ్‌లపై ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాకాల మండలంలో 53 పోలింగ్ కేంద్రాలు, చంద్రగిరిలోని కల్‌రోడ్డుపల్లి, ఐతేపల్లి, అగరాల, నరసింగాపురం, రామిరెడ్డిపల్లి, కొటాల పోలింగ్ కేంద్రాల్లో భారీగా రిగ్గింగ్ పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. రిగ్గింగ్, అక్రమాలు జరిగిన అన్ని పోలింగ్ కేంద్రాల్లో తక్షణమే రీ పోలింగ్ నిర్వహించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే వీటికి సంబంధించిన ఆధారాలతో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజల మద్దతులో ఎమ్మెల్యే నాని గెలవలేక ఇలా తన చిత్తూరు రౌడీలు, తమిళనాడు గూండాలతో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల నుంచే టీడీపీ ప్రభంజనం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

పల్లె వెలుగు విలేకరి (మనుబోలు, నవంబర్ 05, గురువారం) : ప్రస్తుతం జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయకేతనం ఎగురవేశాయని, అదే విధంగా పరిషత్ ఎన్నికల్లోనూ టీడీపీ విజయం



ఖాయమని స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రమైన మనుబోలులో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే తమకు ప్రజాదరణను తీసుకొస్తున్నాయని సోమిరెడ్డి అన్నారు. ప్రజలు అభివృద్ధిని, సంక్షేమాన్ని గమనిస్తున్నారని, ఎన్నికల్లో తమకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఫలితాల్లోనూ కూటమి ప్రభంజనం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండా మోసిన వారిని రాష్ట్రం దాటిస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారని సోమిరెడ్డి విమర్శించారు. అయితే ఆ ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పునిచ్చారని, ప్రస్తుతం ఆయన రాజకీయంగా మూలన కూర్చున్నారని ఎద్దేవా చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నాయకులు చేసిన అవినీతి, అక్రమాలు, దోపిడీకి సంబంధించిన అంశాలు ఎన్నికల సమయంలో కొంతమేర బయటకు వచ్చాయని అన్నారు. అయితే వాటి వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో బెదిరింపులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు జడ్పీటీసీ స్థానాలతో పాటు 79 ఎంపీటీసీ స్థానాల్లోనూ పసుపు జెండా రెపరెపలాడుతుందని సోమిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆదరణతో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, రాయపాటి కిరణ్ కుమార్ కలికి రమేష్ రెడ్డి, సాని వెంకటరమణయ్య, జితేంద్ర ప్రసాద్, చల్లగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం బెంగళూరు నుంచి స్వగ్రామానికి!

పల్లె వెలుగు విలేకరి (మనుబోలు, నవంబర్ 05, గురువారం) : ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ఎంతో కీలకమని చాటిచెబుతూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వగ్రామమైన మనుబోలుకు చేరుకున్నారు. ఉద్యోగ బాధ్యతలు, దూరప్రయాణం, ఖర్చులను సైతం లెక్కచేయకుండా సెలవు పెట్టి మరీ వచ్చి ఓటు వేయడం పలువురికి ఆదర్శంగా నిలిచింది.



గురువారం మనుబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మనుబోలుకు చెందిన శ్రీ సేవానాధం ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి తన బృందంతో కలిసి బెంగళూరు నుంచి స్వగ్రామానికి వచ్చి ఓటు వేశారు. ప్రజాస్వామ్యంపై తమకు ఉన్న నమ్మకంతో పాటు, పుట్టిన ఊరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే సంకల్పంతోనే ఇంత దూరం ప్రయాణించి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వారు తెలిపారు. ఎన్నికలు ప్రజలకు తమ అభిప్రాయాన్ని తెలియజేసే గొప్ప అవకాశమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొన్నారు. ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని, కేవలం సెలవు లేదనో, దూరప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నామనో ఓటు హక్కును వదులుకోకూడదని సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. స్వగ్రామంపై మమకారంతో, ప్రజాస్వామ్యంపై గౌరవంతో బెంగళూరు నుంచి వచ్చి ఓటు వేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల చొరవ స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంది.

ప్రజాస్వామ్యం కోసం పోరాడితే అరెస్టులా..?

● తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి, పులివర్తి నాని అరెస్ట్ ● స్టేషన్‌కు తరలించి 41-ఏ నోటీసులు ఇచ్చి విడుదల

పల్లె వెలుగు ప్రతినిధి(తిరుపతి, నవంబర్ 05, గురువారం) : తిరుపతి రూరల్ మండలం జరిగిన ఎన్నికల అక్రమాలు, రిగ్గింగ్ పై ప్రశ్నించినందుకు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డిని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని తిరుచానూరు పోలీసులు అరెస్ట్ చేయడం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైఎస్ఆర్సీపీ సృష్టించిన అరాచకాలను నిరసిస్తూ, తక్షణమే రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్ కేంద్రం ఎదుట చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న తిరుచానూరు పోలీసులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని బలవంతంగా అరెస్ట్ చేసి తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పోలీసులు డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి 41-ఏ సీఆర్పీసీ నోటీసులు అందించి స్టేషన్ నుండి విడిచిపెట్టారు. పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన అనంతరం డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి రిగ్గింగ్ చేసిన వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రోడ్డెక్కిన మమ్మల్ని అరెస్ట్ చేయడం దుర్మార్గమని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాలరాస్తూ, బూత్‌లలోకి చొరబడి రిగ్గింగ్ చేసిన వారిని వదిలి, శాంతియుతంగా రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని కోరితే, మమ్మల్ని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.



నిరుపేదలకు దుప్పట్లు, బిరియానీ పంపిణీ



పల్లె వెలుగు ప్రతినిధి(గూడూరు, నవంబర్ 05, గురువారం) : బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో గురువారం ఆర్ఆర్ లాండ్రీ అధినేత ఇరగంశెట్టి సుమంత్, సుచరిత దంపతుల కుమారుడు లీల కార్తికేయ మొదటి జన్మదినం సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 50 నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, వెజిటబుల్ బిర్యానీ పంపిణీ చేశారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ. పండుగలు, పుట్టినరోజుల వేళ సమాజంలో ఆపదలో ఉన్నవారిని, పేదలను ఆదుకున్నప్పుడే ఆ వేడుకలకు నిజమైన అర్థం ఉంటుంది. వెజిటేబుల్ బిర్యాని తో పాటు ముఖ్యంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మరియు చలికాలం దృష్ట్యా పేద ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఆలోచనతో ఈ సమయంలో దుప్పట్లు పంపిణీ చేశారు. నేటి తరం యువత ఇలా సేవాభావంతో ముందుకు రావడం ఎంతో సంతోషకరం అన్నారు. అలాగే చిన్నారి లీల కార్తికేయ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.” ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

కోవూరులో ప్రశాంతంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్



పల్లె వెలుగు విలేకరి (కోవూరు, నవంబర్ 05, గురువారం) : కోవూరు నియోజకవర్గంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఎన్నికల ప్రక్రియను శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షించారు. ఎన్నికల ప్రక్రియ సాగిన తీరును తెలుసుకునేందుకు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓ వైపు వర్షం కురుస్తున్నప్పటికీ ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. స్థానిక నాయకులతో మాట్లాడి అక్కడి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. అధికారులను అడిగి పోలింగ్ శాతంపై వివరాలు సేకరించారు. కోవూరులోని శాంతినగర్, పడుగుపాడులోని టీఎన్‌సీ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణ తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే, కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాళెం, విడవలూరు, అన్నారెడ్డిపాళెం, ముదివర్తి, ఊటుకూరు, రామతీర్థం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లో పోలింగ్ సరళిపై ఆరా తీశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ అధికారులు, స్థానిక నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఎన్నికల పరిస్థితులను సమీక్షించారు.

విడవలూరులో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

పల్లె వెలుగు ప్రతినిధి(నెల్లూరు, నవంబర్ 05, గురువారం) : విడవలూరు మండలం, ముదివర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ సంఘం, గిరిజన కాలనీ, తుఫాన్ బిల్డింగ్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని సరిచేసి, బుధవారం మధ్యాహ్నమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ గురువారం తెలిపారు. వేగూరు అగ్రికల్చర్ ఫీడర్ నుండి ఈ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతోందని, ఫీడర్ నుంచి సంబంధిత ప్రాంతాల వరకు సుమారు ఏడు కిలోమీటర్ల మేర పొలాల మధ్య 11 కేవీ విద్యుత్ లైన్ విస్తరించి ఉందని పేర్కొన్నారు. దీంతో విద్యుత్ అంతరాయానికి గల కారణాన్ని గుర్తించి, మరమ్మతులు చేపట్టి పూర్తి చేయడానికి కొంత సమయం పట్టిందని వివరించారు. అయినప్పటికీ, విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేసి మరమ్మతు పనులను పూర్తి చేసి, బుధవారం మధ్యాహ్నమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు. ప్రస్తుతం సంబంధిత ప్రాంతాల ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

పల్లె వెలుగు ప్రతినిధి (గూడూరు, నవంబర్ 05, గురువారం) : గూడూరు మండలంలోని ఎనిమిది ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పిటిసికి 32 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు ఉదయం ఏడు గంటల నుండే బారులు తీరారు. ఉదయం ఏడు గంటలకు ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులకు సీల్ వేశారు. అనంతరం ఎన్నికలను ప్రారంభించారు. ఓటు వేసేందుకు పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా గూడూరు మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూట్ మొబైల్స్ ను ఏర్పాటు చేశారు డీఎస్పీ నరసింహమూర్తి పలు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును పర్యవేక్షించారు.



బాలసదన్ కు వాషింగ్ మెషిన్, విద్యార్థినులకు దుస్తులు పంపిణీ

పల్లె వెలుగు ప్రతినిధి(గూడూరు, నవంబర్ 05, గురువారం) : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గూడూరు రెండవ పట్టణ పరిధిలోని నరసింగరావు పేటలో ఉన్న బాలసదన్ కు వాషింగ్ మెషన్ ను అందించారు. అలాగే అక్కడ ఆశ్రయం పొందుతోన్న 40 మంది విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆరూరు దేవిక ఐదవ వర్ధంతి సందర్భంగా వారి భర్త ఆరూరు శ్రీనివాసచారి (దివ్య సీనయ్య), వారి కుమార్తెలు గురు గాయత్రి, దేవీదుర్గల దాతృత్వంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొణిదెల మునిగిరీష్ మాట్లాడుతూ రోటరీ సభ్యులు దివ్య సీనయ్య వారి సతీమణి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ బాలసదనం లో ఏదో ఒక మంచి కార్యక్రమాన్ని చేస్తుంటారని, అందులో భాగంగా శ్రీమతి ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని ఈ బాలసదన్ కు వాషింగ్ మిషన్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు ఎన్. బాలకృష్ణంరాజు, ఏ. కిరణ్ చక్రవర్తి, బి. రాంప్రసాద్, బాల సదన్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com